ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ:19.08.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రుణమాఫీ పొందని రైతులకు త్వరలోనే ఈ పథకాన్ని వర్తింపచేస్తామని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు.
2. హైదరాబాద్ లో తెలుగుతల్లి విగ్రహం స్థాపించ తలపెట్టిన చోట మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించింది.
3. కేంద్ర సమాచార ప్రసార శాఖ విభాగాలు అన్నిటికీ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేప్పే బాధ్యత ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు రక్షాబంధన్ పండుగను సంప్రాదయబద్దంగా జరుపుకున్నారు.

రుణమాఫీ

రుణమాఫీ పొందని రైతులకు త్వరలోనే ఈ పథకాన్ని వర్తింపచేస్తామని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేసారు. 2 లక్షల రూపాయల పంట రుణాలున్న రైతుల కు వ్యత్యాస సొమ్ముచెల్లించి ప్రభుత్వం అప్పు మాఫీ చేస్తుందని చెప్పారు. హైదారబాద్ లో ఈ మధ్యాహ్నం ఉత్తమ్ కుమార్ రెడ్డ విలేకరులతో మాట్లాడుతూ... లక్షా 20 వేల రూపాయల రుణ విషయంలో ఆధార్ నెంబర్లు సరిగా

లేవని గుర్తించడం జరిగిందని అలాగే లక్షా 61 వేల రూపాయల రుణ మాఫీలో ఆధార్ పాస్ బుక్ నెంబర్లు సరిపోలడం లేదని చెప్పారు. రేషన్ కార్డు లేని 4 లక్షల 83 వేల ఖాతాలను తనిఖీ చేయవలసి  ఉందని చెప్పారు.  అన్ని మండల కేంద్రాల్లో ప్రజా ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రైతులకు మద్దతుగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిన మొత్తం వడ్డీలకే సరిపోలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

ఎమ్ ఎస్ ఎల్

రైతు రుణ మాఫీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీతో సాంకేతిక కారణాల కారణంగా రుణమాఫీ కానీ వారి కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేపటి  నుండి ఈ నెల 30వ తేదీ వరకు రైతు రుణమాఫీ కానీ వారు తమ మండల్లాలోని వ్యవసాయ అధికారులను కలిసి లిఖితపూర్వకంగా పిర్యాదు చేయాలని తెలిపారు. పిటిసి

బీఆర్ఎస్

రాష్ట్ర సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టేందుకు నిర్ణయం తీసుకున్న స్థలంలో మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ  విగ్రహం స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని  బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకించింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి అదే స్థలంలో తెలుగు తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు అన్నారు. అలాగే అంతర్జాతీయ విమానాశ్రయానికి రాజీవ్ గాంధీ పేరు తొలగించి తెలంగాణ ప్రముఖుడి పేరు పెడతామని అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ తల్లి గౌరవార్థం  విగ్రహం స్థాపించాలనుకున్న ప్రముఖ ప్రదేశంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం దురుద్దేశ్యంతో కూడిన నిర్ణయమని తారక రామారావు ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు. బిఆర్ఎస్ పదేళ్ళ పరిపాలనలో రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ రహదారి, రాజీవ్ గాంధీ

విశ్వవిద్యాలయం, రాజీవ్ గాంధీ స్టేడియ, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లు మార్చకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఔదార్యం పాటించిందని అన్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల తమ పార్టీ వైఖరి మార్చుకుంటున్నట్లు తారక రామారావు స్పష్టం చేసారు.

పిఎన్

కేంద్ర సమాచార ప్రసార శాఖ విభాగాలన్నింటికీ  కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేసే బాధ్యత ఉందని కేంద్ర మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ అన్నారు. సంక్షేమ పథకాల సమాచారం అందించడంలో ఆయా విభాగాలు చురుకుగా వ్యవహరించాలన్నారు. అంతుకుముందు మంత్రి చెన్నైలోని సమాచార ప్రసార  విభాగాల కార్యకలాపాలను సమీక్షించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ, పుదుచ్చేరి తదితర రాష్ట్రాలకు చెందిన పిఐబి, సిబిసి, సెన్సార్ బోర్డు, ప్రచురణ విభాగం ఆకాశవాణి, దూరదర్శన్ ల ప్రాంతీయ విభాగాది పతులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఎన్ ఎస్ డి

బండి

దేశంలో విద్యార్థులు యువతకు జాతీయ ప్రమాణాలు, దేశ భక్తికి సంబంధించిన అంశాలపట్ల అవగాహన లేకపోతే దేశం చిన్నాభిన్నం అవుతుందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భారత యువత, విద్యార్థులు జాతీయ అంశాలకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా చొక్కరం నగర్ లో ఈరోజు ఆయన శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసాక మాట్లాడుతూ.. రాష్ట్రంలో మొదటి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్పోరేట్ పాఠశాలలు పూర్తిగా మెరిట్ లపై దృష్టి సారించి సంస్కృతి, దేశ భక్తిని విస్మరించాయని

విమర్శించారు. ఉత్తమ విద్య పొందడం కోసం అధిక ఫీజులు చెల్లించడం సమంజసమేననే అపోహ తల్లిదండ్రుల్లో ఉందని ఆయన అన్నారు.

పిటిసి

సింఘ్వీ

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ తెలంగాణ నుంచి రాజ్యసభకు నామినేషన్ వేసారు. ఆయన వెంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్ చార్జి దీపా దాస్ మున్షీ ఆయన వెంట ఉన్నారు. అభిషేక్ మను తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి సమర్పించారు. తెలంగాణ నుంచి రాజ్యసభకు పోటీ చేసేందుకు సింఘ్వీ అభ్యర్థిత్వాన్ని తెలంగాణ సిఎల్పీ నిన్న ఆమోదించిన సంగతి తెలిసిందే.

మిడ్ డే

సిఎం

నిర్మల్ జిల్లాలో దుర్గ అనే అనాథ విద్య, వైద్య, ఇతర అవసరాలను చూసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్ అబిలాష్ అభినవ్ ను ఆదేశించారు. తల్లి ఆత్మహత్య వల్ల అనాథ అయిన 11 ఎళ్ళ బాలిక దుర్గ సంరక్షణ బాద్యతలను కలెక్టర్ కు అప్పగించారు. నిర్మల్ జిల్లా తన్నూరు మండలం బెల్టా రోడా గ్రామానికి చెందిన భర్త లేని మీరా గంగమణి నిన్నఆత్మహత్య చేసుకుంది. తల్లి అంత్యక్రియలకు డబ్బుల్లేక 11 ఏళ్ళ దుర్గ యాచకం చేస్తుండడాన్ని .. తెల్సుకున్న ముఖ్యమంత్రి ఈ మేరకు ఆదేశించారు. దుర్గను గురుకుల పాఠశాలలో చేర్పించనున్నారు.

పిటిసి

భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని

అహ్మదాబాద్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ ఇన్సిటిట్యూషన్ బృందం ఈరోజు సందర్శించింది. మ్యూజియంలోని పాతతరం వస్తువులకు సంబంధించి అంశాలు గిరిజనులు వాడిన వస్తువుల విదానము గురించి ఈ బృందానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకోవాలసిన బాద్యత అందిరపైన ఉందని అన్నారు. పిటిసి

రక్షాబంధన్

ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా రక్షా బంధన్ పండుగను సంప్రదాయబద్దంగా జరుపుకున్నారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అయిన ఈ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ దీపా దాస్ మున్షీ, ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కాగా .. తనకు గతంలో  చెల్లి కవిత రాఖీ కట్టేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్  తారకరామరావు సామాజిక మాధ్యమం ఎక్స్ లో  గుర్తు చేసుకుంటూ తానెప్పుడూ చెల్లికి అండదండగా ఉంటానని పేర్కొన్నారు.

డెస్క్

సీతక్క

రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ళ ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలుస్తుందని పంచాయత్ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... మహిళలను, ఆడపిల్లలను గౌరవించవలిసిన ప్రాముఖ్యత గురించి ఈ పండుగ తెలియజేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీతక్క రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనకు సీతక్క తదితరులు రాఖీ కట్టారు.

పిటిసి హైదరాబాద్

..........

ఫోటో గ్రఫీ దినోత్సవం

రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఈరోజు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంతరావు ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. సమాచార శాఖ అధికారులు సిబ్బంది అహర్నిషలు కష్టపడుతూ ప్రభుత్వానికి మంచిపేరు తేవడంపై అభినందించారు. ప్రతి కార్యక్రమంలో ముందు రోజు నుండే అధికారులందరూ కార్యక్రమ విజయానికి కంకణబద్దులై ఉండడం ప్రశంసనీయామని ఆయన అన్నారు.  సమాచార శాఖలో దీర్ఘకాలికంగా ఫోటో గ్రాఫర్లుగా పనిచేస్తున్న పబ్లిసిటీ అసిస్టెంట్లు, వివిధ హోదాల్లో పనిచేసిన అదనపు పౌర సంబంధాల అధికారి చింతల శ్రీనివాస్ ఎవిఎస్ అధికారులు నాగరాజ శర్మ, ప్రసాద్ గవర్నర్ కార్యాలయంలో పనిచేస్తున్న లక్ష్మీ నారాయణ పబ్లిసిటీ అసిస్టెంట్ కిషోర్ లకు కూడా ప్రత్యేక

అవార్డులు లభించాయి అవార్డులు పొందిన అధికారులను కమీషనర్ ఘనంగా సత్కరించారు.

పిఎన్

హెవీ రెయిన్స్

రాష్ట్రంలో ఈ సాయంత్రం అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్ జిల్లా భీంగల్ లో అత్యధికంగా 10.3 శాతం వర్షపాతం నమోదైంది. జగిత్యాల, యాదాద్రి భువనగిరి, నిర్మల్, మేడ్చల్ మల్కాజ్ గిరి తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసాయి. హైదరాబాద్ లో షేక్ పేట్, ఖైరతాబాద్ మొదలైన అనేక ప్రాంతాల్లో కొన్ని గంటల్లోనే ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఒక టెర్మినల్ లోకి వర్షపు నీరు చేరింది.

ఎమ్ఎస్ఎల్

వనపర్తి జిల్లా

వనపర్తి జిల్లాలో రైతుల సంక్షేమం కోసం అమలుచేసిన రుణ మాఫీ పథకం కు సంబంధించి సమస్యలను తెలుసుకొని,పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారులను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు.రెండు లక్షల లోపు రుణం ఉండి మాఫీ కానీ రైతులు ఆయా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. .

పిటిసి

జనగామ జిల్లా

జనగామ జిల్లాలోని దివ్యాంగులైన విద్యార్థుల 2024-25 విద్యా సంవత్సరంలో ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ తో పాటు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగంగా ఫ్రెష్ & రెన్యువల్ "నేషనల్ స్కాలర్ షిప్" దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.నేషనల్ స్కాలర్ షిప్ ల కోసం www.depwd.gov.in, ఆన్ లైన్ పోర్టల్: schoolarahip gov.in లో దరఖాస్తు చేసుకోవాలి అని సూచించారు. సంబంధిత దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పిటిసి

అపాయింటెడ్

ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కి చెందిన 1982 ఐఎఎస్ బ్యాచ్ కి చెందిన ఐఏఎస్ అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ హైదరాబాద్ ADMINISTRATIVE STAFF COLLEGE కి నూతన డైరెక్టర్ జనరల్ గా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా డాక్టర్ రమేష్ కి 34 సంవత్సరాల అనుభవం ఉంది. ఆయన అనేక సీనియర్ పదవులను నిర్వహించారు. డాక్టర్ రమేష్ కుమార్ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానం

కార్యనిర్వాహక అధికారి తదితర బాధ్యతలు నిర్వహించారు. రిటైర్మెమెంట్ తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.

పిఎన్

జనగామ న్యాయవాదుల బహిష్కరణ

హైదరాబాద్ కూకట్ పల్లి న్యాయవాది సంతోష్ పై బోరబండ సబ్ ఇన్స్పెక్టర్ అమానుషంగా దాడి చేసి గాయపరిచినందుకు నిరసనగా తెలంగాణ న్యాయవాదుల సమాఖ్య రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో ఈరోజు జనగామ జిల్లా న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్ర ఋషి అధ్యక్షతన సమావేశం నిర్వహించి పోలీసుల తీరును తీవ్రంగా ఆక్షేపించారు. PTC

సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటూ రక్షణ కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, పురుషుల నుండి రక్షణ పొందే స్థాయి నుండి స్వీయరక్షణ నేర్చుకొని పురుషులను రక్షించే స్థాయికి మహిళలు ఎదగాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.రక్ష బంధన్" సందర్భంగా జిల్లాలోని తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ & డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి మాట్లాడుతూ . రాఖీ పండుగ సందర్భంగా ఇంటికి పోలేదని బాధపడవద్దని, మేమంతా అండగా ఉన్నామని బాలికలకు చెప్పారు. జిల్లాలో మహిళల రక్షణకు అనేక కార్యక్రమాలు నిరహిస్తున్నామని కూడా ఎస్పీ ఈ సందర్భంగా చెప్పారు.

పిటిసి



**K T R**:

Sri Lankan Minister of State for Trade and Environment Sathasivan Viyalendran Vialanderan met BRS Working President K Taraka Rama Rao in Hyderabad today. It was a courtesy meeting. During the meeting, Sathasivan shared that he had previously highlighted in the Sri Lankan Parliament the remarkable progress achieved by the newly formed state of Telangana in just ten years since its establishment in 2014, according to a statement from the BRS party.

Sathasivan praised Taraka Rama Rao's efforts as Minister of IT and Industries in making Telangana a prime destination for investments. He lauded significant growth in Telangana's IT, manufacturing and pharma sectors. Speaking on the occasion, Taraka Rama Rao reflected on the last ten years of Telangana's progress. The event was attended by MP Vaviraju Ravichandra and other party leaders. 11 PN

**SEETHAKKA**:

State Panchayat Raj and Women and Child Welfare Minister Anasuya Seethakka said the Rakhi festival symbolises the love and affection between brothers and sisters. Speaking to the media today, the minister extended her best wishes on the occasion of Rakhi. She highlighted that the festival underscores the importance of respecting women and girls. Minister Seethakka also mentioned that she extended her Rakhi wishes to Chief Minister Revanth Reddy. Seethakka and others tied Rakhi to the Chief Minister at his residence in Jubilee Hills on the occasion. 07 PTC-HYD

**CM** :

Chief Minister Revanth Reddy directed Nirmal District Collector Abhilash Abhinav to ensure that Durga, an orphan's educational, medical and other needs are met. Chief Minister Revanth Reddy responded after knowing the plight of 11-year-old girl who was orphaned after her mother's suicide. A single mother Mera Gangamani of Beltaroda village in Tanur Mandal in Nirmal district committed suicide yesterday. Struggling to arrange funds for her mother's funeral, Durga was forced to beg. Upon learning of her plight, Chief Minister intervened and issued orders. Durga will be admitted to Gurukula Pathshala. The Collector assured any medical or other issues will be promptly addressed, according to an official statement released today. 09 T:27 PTC



**BANDI** :

Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar has warned that the country faces the risk of disintegration if students and youth are not made aware of ongoing national developments and issues such as patriotism.

Sanjay Kumar urged Indian youth and students to stay vigilant, constantly develop awareness about national issues, and be wary of forces that may divide the country. He was speaking after laying the foundation stone for the new building of Sri Vidyaranya Awas Vidyalaya at Chokkaramnagar in Mancherial District today. Bandi Sanjay praised the alumni for coming forward to build the first Shishu Mandir building in the State. He criticized corporate schools for focusing solely on academics, neglecting culture and patriotism. He lamented that many parents mistakenly believe that higher fees guarantee better education, without considering the importance of culture, civility, discipline, and societal values. 12 PTC

**APPOINTED**:

Dr. Nimmagadda Ramesh Kumar, a 1982 batch IAS officer from the Andhra Pradesh cadre, assumed charge as the new Director-General of the Administrative Staff College of India

(ASCI) in Hyderabad today. Dr Ramesh Kumar has a distinguished 34-years career as a civil servant, holding numerous senior positions with distinction. His notable roles include serving as Joint Executive Officer and later as Executive Officer of Tirumala Tirupathi Devasthanams. After his retirement, he served as the State Election Commissioner of the newly formed state of Andhra Pradesh from 2016 to 2021. 07 46 PN

**RAKSHA BANDHAN**:

Raksha Bandhan festival was celebrated with traditional fervour and gaiety across the State today. The festival signifies brother-sister bonding. AICC incharge of party affairs in Telangana Deepa Dasmunsi, Congress MLA Parnika Reddy, State women's commission Nerella Sharada and other women leaders tied Rakhis to Chief Minister Revanth Reddy. BRS Working President K T Rama Rao posted on X a photo of his sister and party MLC Kavitha tying Rakhi to him in the past and said he would stand by her through thick and thin. 07

T:53 DESK



**SINGHVI**:

Senior Congress leader Abhishek Manu Singhvi filed his nomination papers for the Rajya Sabha seat from Telangana today accompanied by the Chief Minister Revanth Reddy, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, Cabinet ministers and AICC in-charge for the State Deepa Das Munshi, the Congress nominee submitted his papers to the returning officer Upender Reddy. The ruling Congress Legislature Party (CLP) in Telangana yesterday endorsed the candidature of Singhvi for the Rajya Sabha bypoll. 06

MID-DAY

**B R S**:

The BRS party opposed the State government's decision to install a Statue of former Prime Minister, the late Rajiv Gandhi, at a location originally designated for Telangana Talli Statue opposite State Secretariat in Hyderabad. BRS Party working president KT Rama Rao said after his party returns to power, it would remove Rajiv Gandhi's Statue and install Telangana Talli Statue at the same location. He also said party will rename Rajiv Gandhi International Airport after a prominent Telangana icon. Speaking to media persons in Hyderabad today, Rama Rao said decision to place Rajiv Gandhi's statue at prominent location contradicted original intention to honour Telangana Talli. He urged Congress leaders to reconsider their plans. He pointed out that during the BRS's 10-year rule, they refrained from renaming schemes and organisations names like Rajiv Aarogyasri, Rajiv Rahadari, Rajiv Gandhi University, Rajiv Gandhi Stadium at Uppal and Rajiv Gandhi International Airport. However, he said Congress party's recent actions had now forced his party to reconsider its stance. He slammed the Congress for disregarding the sentiments of the people of Telangana by disrespecting Telangana Talli.

14 PN

**HEAVY RAINS:**

Heavy rains lashed several parts of the State today. Bheemgal of Nizamabad district recorded the highest rainfall of 10.3 cms while several other areas in the district witnessed heavy rain. Parts of Jagityal and Yadadri Bhuvanagiri, Nirmal and Medchel Malkjagiri districts also received heavy rains. In Hyderabad too, several parts, including Shaikpet and Khairatabad received over 5 cms in a few hours. At Rajiv Gandhi International airport, rainwater entered into one of the terminals. However, airport authorities said there was no seepage, and the officials are working with technical experts to drain out water. 08 T&U: 81 MSL

**CROP LOAN**:

State Irrigation minister Uttam Kumar Reddy today clarified that the crop loan waiver for the farmers whose loans have not been waived for some reasons will be done soon. He said loans of the farmers who have over 2 lakh rupees will be waived off by the government after the payment of difference amount. Speaking to newsmen along with Jupalli Krishna Rao, in Hyderabad this afternoon, the Irrigation minister said in case of 1.2 lakh farmers, the Aadhar numbers are noticed to be incorrect while the Aadhar and passbook numbers are mismatching in cases of 1.61 lakh farmers. He said 4.83 lakh accounts need to be verified as they have no ration cards. He further said 8 lakh accounts have loans over 2 lakh rupees. The minister added that Grievance Centers have been set up at all Mandal Kendras to address the complaints. He alleged that the previous government failed to set up centre in support of farmers and amount paid by the BRS government were even insufficient to the interests. 12MSL

**KAVITHA**:

Supreme Court is scheduled to hear the bail plea filed by BRS MLC Kavitha tomorrow in corruption and money laundering cases linked to the alleged Delhi liquor policy scam. Last week, the apex court agreed to examine Kavitha's plea and asked the Central Bureau of Investigation (CBI) and Enforcement Directorate (ED) to file their reply. It declined to pass any interim relief without hearing the side of investigative agencies. 05
98 NSD

**I & B** : (MUST)

Union Minister of State for Information and Broadcasting Dr.L.Murugan said that all the media units of Ministry of Information and Broadcasting have the responsibility of making the people aware of the schemes of the Union Government. Murugan asked the departments to be proactive in sharing information about the welfare schemes. Earlier, the Minister reviewed all the activities of the media units in Chennai today. Regional heads of the Press Information Bureau, Central Bureau of Communication, Central Board of Film Certification, Publication Division, Akashvani and Doordarshan from Tamilnadu, Andhra, Karnataka, Kerala, Telangana and Puducherry participated in the review meeting. 09 T &U:107 NSD



## HEAD LINES

01.State Irrigation minister Uttam Kumar Reddy clarifies that the crop loan waiver for the farmers whose loans have not been waived for some reasons will be done soon.
02.The BRS party oppose the State government's decision to install a Statue of former Prime Minister, the late Rajiv Gandhi, at a location originally designated for Telangana Talli Statue in Hyderabad.
03.Union Minister Dr.L.Murugan says all media units of Ministry of I & B have responsibility of making people aware of schemes of Union Government.

04.Raksha Bandhan festival was celebrated with traditional fervour and gaiety across the State today.

**O R D E R**

| | | | | | |
|---|---|---|---|---|---|
| CROP LOAN | → | B R S | → | I & B | → |
| SINGHVI | → | BANDI | → | ////BREAK///// | → |
| C M | → | RAKSHA BANDHAN | → | SITAKKA | → |
| KAVITHA | → | HEAVY RAINS | → | OLD PHOTO GRAPHY (DIRECT) | → |
| APPOINTED | → | AND OTHER ITEMS ( IF ANY) | → | | |